118

ప-కా (ఆధునిక రచయిలు)
కు = 13

శ్రీరస్తు.

శ్రీహయగ్రీవాయనమః.

ఋతువిలాసము.

ఇది,

సరసకవివర్యుండును గవిరాజమిత్రుండునగు

కొమాండూరు శ్రీనివాసాచార్యునిచే

రచియింపఁబడి

శ్రీమద్విశిష్టాద్వైత ప్రథమదిగ్గజాచార్యేత్యాది

బిరుదాంకితులగు

శ్రీమత్తిరుమల-తిరుపతి-పరవస్తు

శ్రీనివాసాచార్యులయ్యవార్లవారి

సాహాయ్యంబున

నెల్లూరు,

రంగనాయకులపేటయందలి

శ్రీమత్సరస్వతీ నిలయ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడియె.

1897 సం॥

,, ర పటీరముక్. పటీరముల్.

శుద్ధాశుద్ధపత్రిక.

పుట.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧	౧౨	నెడ.	నెద.
౨	౧౪	షష్ఠ్యంత.	షష్ట్యంత.
౩	౩	మధ్యము.	మద్యము.
,,	౧౪	పెదంబు.	కుచంబు.
,,	౧౯	దవిని.	దివిచి.
౪	౧	కలంజా.	కనరా.
,,	౨౬	గర్దమ.	కర్దమ.
,,	౩౦	లీఁగెడు.	వీఁగెడు.
౬	౩౧	దములో.	దముతో.
౭	౧౩	వలీన.	నవీన.
,,	౨౭	బోండ్ల.	బోండ్లు.
,,	౩౦	నల్లనిఁజ.	నల్లనఁజి.
౮	౧౦	గోరిలు.	గారెలు.
,,	౧౭	పయ్యెదలు నైవశ.	పయ్యెరలు నైవస.
౯	౩	గుండ.	గుండ.
,,	౧౩	మాలలు.	మాలల.
,,	౧౭	గడుపాటు.	గరుపాటు.
,,	౨౦	జూచిన.	బూచిన.
౧౧	౫	నంతయు.	నెంతయు.
,,	౨౩	జెల్లున.	జెల్లుగ.
,,	౨౯	కోటలు.	కోటుల.
౧౨	౬	పొలతుక.	పొలఁతుల.
,,	౨౧	తొగలి.	తొగవి.
౧౩	౧౫	నవీన.	విలీన.
౧౫	౭	రుచక.	రుచిక్ష.
౧౬	౨౩	బుమున.	బుముల.
౧౭	౫	చెలిమం.	చెరిమం.
,,	౨౭	విసిరిన.	విరిసిన.
౧౮	౧౧	దంషలుఁ.	దండలఁ.
,,	౪	పటీరముఁ.	పటీరముల్.

పుటం.	పఙ్క్తి.	తప్పు.	ఒప్పు.
౧౫	౧౮	దంబులట్.	దంబులుట్.
౧౬	౧౯	కేళపా.	కేశపా.
,,	౧౭	పొదలెడి.	పొదవెడి.
,,	౨౫	దూరెఁగు.	దూరెకు.
౨౦	౫	నొల్లలియ.	నొల్లియ.
౨౨	౧	కుఁడకు.	కుందకు.

శ్రీ

శ్రీహయగ్రీవాయనమః

ఋతువిలాసము.

ఉ॥ శ్రీనలినాననన్ హృదయసీమను జేర్చి సమస్తలోకముల్ ।
మానుగ బొజ్జనుంచి మునిమండలచిత్తముల న్వసించుచున్ ।
బూని చరాచరాళి నుడివోనికృపన్ భరియించు నార్తర ।
క్షానిరతుండు శౌరి మము శాశ్వతసంపదలిచ్చి ప్రోచుతన్॥ ౧.

ఉ॥ ఏతలిరాకుబోఁడి భజియించెడు భక్తుల కిష్టసంపదల్ ।
ప్రీఁతిగ నిచ్చు నేయువిద బల్విడిఁగొల్వఁ గొలల్దొలంగు నెం ।
పేతరుణీలలామకృప నెంతయుఁ గల్గెడు నట్టి పద్మ స ।
చ్చీతలమా కటాక్షరుచిఁ జెంగఁగఁ జేయుత మాకభీష్టముల్॥ ౨.

ఉ॥ భావమునందలంప ననివారితవిద్యయు వాక్ప్రసిద్ధియున్ ।
జేవయు సౌఖ్యము న్సిరియు సిద్ధియు బుద్ధియుఁ గల్గఁజేసి యిం ।
పావహిలంగ నేలెడు నిరామయకాయుని శ్రీరమాహయ ।
గ్రీవుని నాదిదేవు నెడఁ గీల్కొనుభక్తి భజింతు నిచ్చలున్॥ ౩.

ఆ.వె॥ వామలూరుతనయు ద్వైపాయనుని గాళి। దాసు మాఘు బాణు దండి దలఁతు।
నన్నయాఖ్యు దిక్కనను శంభుదాసుఁబో । తన్న పెద్దనార్యు సన్నుతింతు॥ ౪.

ఉ॥ ఆర్యనుతున్ లసద్గుణమహాంబునిధానము సర్వశాస్త్రవి ।
ద్వర్యుని సాత్త్వికాత్ముని నుదారవచస్కుని శేముషీసురా ।
చార్యునిఁ గౌశికాన్వయునిఁ గర్మధురీణుని వీరరాఘవా ।
చార్యుని మద్గురున్ మదిని సంతతమున్ భజియింతు నెమ్మితోన్ ॥ ౫.

క॥ మిత్రున్ భారద్వాజ సు। గోత్రున్ ద్రాహ్యాయణైక గురుసూత్రు సుచా ।
రిత్రున్ సామామ్నాయ సు । పాత్రున్ బరవస్తుశ్రీనివాసార్యమణిన్ ॥ ౬.

మ॥ చెలికారంబున నొక్కనాఁడు హితగోష్ఠిన్ జేరి యుండంగ న
న్నలరన్నన్గని మిత్ర నీకవితలింపారుంగదా సమ్మదం ।
బెలయంగా రచియింపు మాంధ్రమున నింపేపారు చందంబుతో ।
నలవారంగను గాళిదాసు ఋతుసంహారంబు గారంబునన్॥ ౭.

క॥ రంజనమై సంగము వ । ల్సంజక్కని లీలనేలు జనపతి యగు మృ ।
త్యుంజయ నిశ్శంకేంద్రుని । కింజవిగూర్పు మొగినీదు కృతిచే ననుచున్ ॥ ౮.

క॥ మము నించుక పేర్కొని య । క్కమలానాయకుని నిమ్మగను గృతిపతిగా

నమరింపుము మాయెడ నే। స్తము నింపుమటన్న సమ్మదంబారంగన్ ॥
క॥ సరసగతిభావ్యకారుల । తిరువడిగళుఁ జెందిమనుచు దృఢమానసుఁడై।
పరఁగినయదణపురత్తు । పెరియాళ్వారులపదవినిఁ జేర్కొనఁజన దే॥ ౧౦
క॥ తత్తనయుఁడునిగమాంతవి । దుత్తముఁడైవాఙ్మతిస్ఫుటోరగవిభుఁడై ।
యుత్తరదిగ్జయమునస । ద్వృత్తంబునభట్టనాథదేశికుఁడొనరన్॥ ౧౧
క॥ పరవస్తుస్థాపనమునఁ । బరవస్తుకదిగ్గజార్యపటుబిరుదంబుల్ ।
దొరకోలువడసిధరణిన్ । గురువైష్ణవనిచయమునకుగురుతైయలరెన్॥ ౧౨
క॥ ఆవంశక్రమమునఘణి । దేవసముఁడుకృష్ణయార్యదేశికుఁడుయశ ।
శ్రీవఱలెఁదత్కుమారుఁడు । శ్రీవరదార్యగురుఁడిలను జెన్నసలారెన్॥ ౧౩
క॥ ఆర్యస్తవనీయునకున । వార్యవచోధుర్యునకునువర నార్యునకున్ ।
శౌర్యంఘ్రిజలజసేవా । కార్యజ్ఞుఁడుశ్రీనివాసఘనగురుఁడుదగెన్॥ ౧౪
క॥ ఈయనఘునకునుమాకును । శ్రీయుతమృత్యుంజయాంకపృథ్వీశునకున్ ।
బాయకననపాయకృపా । మేయుఁడయిశ్రీలిడన్ సమిద్ధమనీషన్॥ ౧౫

ష ష్ఠ్యం త ము లు.

క॥ ఓంకారశబ్దమయునకు । శంకరముఖదైవనికరసద్ధ్యేయునకున్ ।
బంకహరనికాయ్యునకున్ । పంకణశయునకును బీతకౌశేయునకున్॥ ౧౬
క॥ హరికి నిరయోరులతికా । చ్ఛురికి సురవిరోధిమత్తశుండాలసుకే ।
సరికనతలోకముస్తాఁ కిరికి దయాలహరికమృతకేళీఝరికిన్॥ ౧౭
క॥ పరునకు మునిమానసను । విరునకు రక్షోవిదళననియతశరధను ।
ర్ధరునకు శుభకరునకు శ్రీ । వరునకును మస్తలోకభరణపరునకున్॥ ౧౮
క॥ హారిరసంబులనుజమ । త్కారమెనయుకాళిదాసకవిదగుఋతుసం ।
హారంబునాంధ్రమునవ । లారహినొనరింతుఋతువిలాసమనంగన్ ॥ ౧౯

❊ గీష్మర్తు వర్ణనము. ❊

చ॥ తివిరి నిదాఘవేళయరుదెంచెనుబోఁటికిరంబువేఁడిమిన్ ।
నెవడెడివేవెలుఁగుభజనీయుఁడుగాఁదగుచందమామయున్ ।
దవిలిమునుంగనింపగునుదంబునురమ్యదినాంతసంఘమున్ ।
నవసవగాశమించినయనంగుఁడునైకడునాప్పమీఱఁగన్ ॥ ౧
చ॥ ఇరులగమిన్ హరించురజనీనునిచే మురిమించుగాత్రులున్ ।
హరువుగఁగాఁ్రిలుచిత్రజలయంత్రములంబొలుపారుగేహముల్ ।
సరసపుఁజంద్రకాంతమణిజాలవితర్దులుగల్గి చెన్నుగన్ ।
బరఁగెనిదాఘవేళజనవారమనోజసుఖోపభోగ్యమై ॥ ౨

చ॥ అనువుగ నొప్పె గ్రీష్మసమయంబున రాత్రులు చందనాదులన్
మునుకొను మంచితావుల సమున్నతమై ఖరిమించు మేడలన్ ।
ఘనకబరీముఖానిలవికంపితమధ్యములంగ జోరుదీ ।
పనమగు తంత్రిపాటలు నవంబుగఁ బ్రోడలకింపుఁ గూర్చుచున్ ॥ ౨౨.

చ॥ వలిపపుటొల్లెకట్లఁ జెలువంబగు మేఖలలన్నితంబముల్ ।
మలయజచర్చలన్విషులమౌక్తికహారములన్ గుచంబులన్ ।
జలములనాడి యిడ్డపలుచందపుఁ దావుల బొల్చి పెన్నెరుల్ ।
గలిగి ప్రియాళితాపములఁ గ్రన్ననఁ బాపు సరోజగామినుల్ ॥ ౨౩.

చ॥ అనిశము రాగరంజితములై తగుల త్తుకలింపుఁ బెంపఁ జె ।
న్నొనరెడి నూపురప్రభల నొప్పరళించు వధూపదంబులన్ ।
మొనసెడి రాకపోకలను మ్రోయు మనోహరహంసకధ్వనుల్ ।
జనముల మానసంబుల వశంబొనరించెను శంబరారికిన్ ॥ ౨౪.

ఉ॥ మంచుల మించులం దొలకు మౌక్తికహారము లొప్పమీఱఁగా ।
సంచితచందనద్రవసమర్పణఁ జేసిన వధూపదంబులున్ ।
గాంచనమేఖలాలసితగాఢనితంబము లింపుఁ గూర్చి వే ।
పెంచె సముత్సుకత్వముఁ బృథ్వీజనకోటికిఁ జన్నొంబుజంబులన్ ॥ ౨౫.

చ॥ సవురుగ నింపుఁ గూర్చు తనుసంధుల నెల్లెడ నోలిఁ జెమ్మటల్ ।
దివిరి స్రవించుచుండ బలు తేఁకువ దట్టపువాసముల్వెసన్ ।
దవిచియలంతి మొల్లియలఁ దిప్పని చన్నులమీఁదఁ గప్పిర ।
య్యవసరమందుఁ బ్రోడలగు నంబుజపత్రవిశాలలోచనల్ ॥ ౨౬.

ఉ॥ గందపునీటి తుంపురులఁ గైకొని పీవనఁ బుట్టు తెమ్మెరల్ ।
సెందినహారముల్వొలయు సిబ్బెపుగుబ్బలమీఁద పూఁతలున్ ।
గ్రందుగ వీణెలం బాడము కాకలిగీతరవంబు లిష్టగున్ ।
సొక్కొందినయట్టులుండు మరునుద్ధతి మేల్కొనఁ జేయ నేరిచెన్ ॥ ౨౭.

ఉ॥ తెల్లనిమిద్దెటెమ్ములను దిన్ననిజవ్వనులోలి రాత్రులం ।
దల్లనఁ జొక్కి కూర్కఁగఁ దదాననముల్గను నుత్సుకంబుసం ।
ధిల్లఁగ జూచి చూచి కడుఁ దేఁకువ రేతు దలందుఁ దోఁచు జా ।
బిల్లి కరంబు సిగ్గుగొను వీఁకను బాండురతన్వహించుచున్ ॥ ౨౮.

ఉ॥ ఇంతులఁ బాయుటన్ దలచు మెఱింగల మెంతయు మానసంబులన్ ।
బంతము మీఱ నేర్చఁగఁ బ్రవాసుల సహ్యమరుత్సమాహతా ।
త్యంతపరాగపుంజముల నబ్జహితోగ్రకరప్రతాపితా ।

నంతనుగన్నులెత్తికలఁజాలరిఁకేమనఁజాలరయ్యెడన్ ॥ ౨౯

చ॥ మృగములువెల్లురెండలనుమిక్కిలితాపముఁజెందియెంతయున్ ।
దగగొనిచేటుపాటులనుదాలువులెండివనాంతరంబులన్ ।
బాగులుచునంజనచ్ఛవినిఁబోలిచెలంగఁగనీళులంచుచాగిన్ ।
గగనముఁజూచినిక్కడుఁదగందలఁపుల్పొలిపోవుచుండఁగన్ ॥ ౩౦

చ॥ పొలుపుగసుందరోడుపవిభూషితలై చెలువొందుసంధ్యల ।
ట్లలఘువిలాసభాసురములై చిఱునవ్వులఁగూడివక్త్రపున్ ।
సొలపులనీనుచూపులనుసుందరులంగజదీపనంబులన్ ।
బలుపుగొనంగఁజేసిరిప్రవాసులడెందములన్రయంబునన్ ॥ ౩౧

చ॥ ఖరకరచిత్రరశ్మలనుగ్రాఁగికరంబువిదహ్యమానహా ।
సరణినిఁదప్తరేణువులసంతతిరేఁచియధోముఖంబుగా ।
గిరిగొనువక్రయానములఁగేరిపొరింబుగవెట్టుగాలియ
ప్పరుసననెమ్మిక్రిందభువిఁబ్రాఁకెడిసత్ఫణిభంగిఁగ్రాఁగిచెడున్ ॥ ౩౨

చ॥ ఒదవెడిదప్పిఁజేడ్పడిమహోత్కటతీవ్రపరాక్రమైకసం ।
పదసడలంగమాటికినివారణనూర్చుచునోరువిచ్చుచున్ ।
మదగజరాజిమ్రోలఁబెరిమన్దిరుగంగనిజిహ్వయార్చుచున్ ।
బొదలుసటల్చలింపహరిపోతముమిన్నకయుండెనత్తఱిన్ ॥ ౩౩

ఉ॥ మెండుగనెండగాయుచునుమేదినిదప్తముఁజేసినట్టిమా ।
ర్తాండమరీచికానిచయమంగిలులన్గరసీకరంబులన్ ।
గండలనార్పదప్పిఁగొనికాయములొయ్యననేలపై చివే
దండములప్డుసింహములధాటికిభీతిలవింతయేనియున్ ॥ ౩౪

ఉ॥ వేలుపమందునిప్పుబలువీఁకనుభానుకరప్రసారముల్ ।
సోలఁగమేనిసత్త్వములఁజయ్యనఁబాపినచోమయూరముల్ ।
వ్యాళములంతికంబుననవారణఁగ్రుమ్మరఁజంపనొల్లకన్ ।
జాలిఁగలాపచక్రములసందులఁజొన్పడిబల్మొగంబులన్ ॥ ౩౫

చ॥ అలసెడుభద్రముస్తలనునారినగర్దమసంచయంబులన్ ।
బొలుచుసరఃప్రదేశములమోఱలఁద్రవ్వువరాహవారముల్ ।
జలజహితప్రభూతకరజాతములేర్చిననిల్వలేకయ ।
య్యెలయుదరంబులోఁజొరఁగనెత్తినచాడ్పునఁదోఁచెనయ్యెడన్ ॥ ౩౬

ఉ॥ వేఁడిమిగల్గుభానువులలీఁగెడువేవెలుఁగావినింపఁగా ।
లాడకపంకపంకిలసరోంతరనీరములొయ్యఁబానిచి ।

ట్టాడఁగనీనియొండకుభయంపడిభేకములుప్పడూపచేఁ ।
బోఁడిమిదప్పియున్నఫణిభోగపరంపరమాటుచేరెడిన్ ॥ ౩౭.

చ॥ జలమిపురంబయల్పడిపసందుగఁగ్రాలుమృణాళజాలముల్ ।
వెలికిలఁబడ్డమీనములుభీతిలికుందెడుసారసంబులున్ ।
జలముననొండునొండుఁగడనంబొనరించుమదేభయూథముల్ ।
గలిగిసరోవరాంబువులుకర్దమసాంద్రములై విరాజిలున్ ॥ ౩౮.

ఉ॥ నీరజమిత్రవిద్యుతివినిర్గతమస్తమణిప్రభాళిచే ।
సారెఁజలించునాల్కకపసంతతమున్వెలికొత్తుగాలిచే ।
స్ఫారవిషాగ్నితుల్యరవిబంధురభానుచయాళిచేఁదగన్ ।
దారుచుఁజంపనొల్లమమదంబతికుండలిభేకమండలిన్ ॥ ౩౯.

చ॥ బలుపగునీరువట్టుఁగొనిపల్మఱునీళులయుక్కలారయన్ ।
సెలవులఫేనముల్గదలఁజెందొవకెంపుఱళించునాలుకల్ ।
చలనమునొందనాస్యపుటజాలముగన్పడమోఱలెత్తిపె ।
ద్గలముగఁజూడసాగెగిరికందరనిర్గతసైరిభావళుల్ ॥ ౪౦.

చ॥ సురుచిరదావపావకవిశుష్కితబాలతృణాంకురంబులన్ ।
బరుషమరుత్కదంబకవిపాతితపక్వపలాశమండలిన్ ।
ఖరకరతీక్ష్ణరశ్ములనకాండములైనజలాశయమ్ములన్ ।
బరఁగెడుకానలయ్యెడనభంగురసాధ్వసదాయకంబులై ॥ ౪౧.

చ॥ అవధిగఁజూర్ణపర్ణమహిజావళినూర్చుచునుండెఁబుల్గులున్ ।
దవదహనాత్తభీతిమలదండపొదల్సొరఁబాఱెఁగీశముల్ ।
దివిరిజలేచ్ఛనెల్లెడలఁద్రిమ్మరియొన్గవయంబులుంద్రుషన్ ।
దవిలియవక్రకూపములదగ్గరియొన్శరభంబులత్తఱిన్ ॥ ౪౨.

క॥ ఘోరయుప్రభూతవాతములఁబొల్పుగనెల్లెడరాజిమండుచున్ ।
సరసజపాప్రసూనవిలసద్రుచిఁజెందిరపున్విలాసమున్ ।
దారసిసమీపభూజములఁదోరపుకొమ్మలనెక్కినిక్కని ।
బ్బరముగఁగాల్పఁజొచ్చెవనవహ్నిదెసల్గలయంగఁబ్రాఁకుచున్ ॥ ౪౩.

చ॥ కరువలిపెంపుఁజేయగిరికందరసీమలయందుఁదోఁచుచున్ ।
సరవిఁద్రుణావనీస్థలులఁజక్కటిఁబాయకదోఁగియాడుచున్ ।
గొరలిచిటాపొటధ్వనులఁగీచకకాననపఙ్క్తిఁబాడుచున్ ।
దరమెమెకంబులన్వనులదారుణబాఱదవాగ్నిపెల్చనన్ ॥ ౪౪.

ఉ॥ బూరుగుచెట్టులందొలుతఁబుట్టియనేకవిధంబులొప్పఁగా ।

భూరుహకోటరంబులను బొల్చి హిరణ్యరుచిం జెలంగుచున్ ।
చేరిచిపండుటాకుగనిఁ జెంపగు సాలము లెక్కి గాలితో ।
సారెకు సంచరించె వనిజంట మొగంబుల సామియామునన్ ॥ ౪౫.

చ॥ కరికిరి కేసరి ప్రముఖ కానన జంతువితానముల్వనిన్ ।
గరకరనగ్ని మేనులను గాల్పఁగ సైపక వైరమేదియున్ ।
లరితనమారఁ బర్వతబిలమ్ముల మెట్టుబయళ్ళులన్నదీ
పరిసర సైకతస్థలులఁ బాయక చేరి వసించెఁ జెల్మితోన్ ॥ ౪౬.

చ॥ కమలవనీ చితాంబువులు కమ్మని తావులనొప్పు పాదిరుల్ ।
విమలజలాభిషేకములు వేడుకఁ గూర్చెడు చంద్రికావళుల్ ।
గొమరగు సౌధముల్వలయు సుకొమ్మల సోయగమైన గానముల్ ।
గ్రమత నిదాఘవేళ నిడెఁ గామ సముద్గమముల్ జనాళికిన్ ॥ ౪౭.

వర్షర్తువర్ణనము.

ఉ॥ శీకర పాళిఁ గూడికొని చెల్వగు మబ్బు మదేభమై తటి ।
ల్లోకము కేతనంబయి విలోలఘనార్భటి సన్మృదంగమై ।
జోకఘనాఘనంబు సొగసుల్నిగుడం జను దెంచె గాముకా ।
నీకహితంబు గాఁగ నవనీపతి లీలసమున్నత ధ్వనిన్ ॥ ౪౮.

చ॥ లలితవినీల కైరవదళంబుల కాంతుల నొక్కచోటు పెం ।
పలరెడు కజ్జలచ్ఛవులయందము సూపుచు నొక్కచోటు వీఁ ।
కలుగల వేఁకటింబొదలు కాంతల చన్మొనలట్టు లొక్కచో ।
టలవడ నింగి నెల్లెడల నంబుదమండము గంతుమీఱెమున్ ॥ ౪౯.

ఉ॥ పెల్లుగ నీరువట్టుగొని బిమ్మటి నొందిన చాతకాళి అం ।
పిల్లుచుఁ గోరుకోర్కెలకు మించ బరువ్వెసనబ్బఁ దాఁనిమాం ।
ద్యోల్లసితంబులై వెలయు నొక్కటు శంబర ధారలెల్లెడన్ ।
గొల్లగ నించె నంబుధరకోటి మనోహర గర్జలొప్పఁగన్ ॥ ౫౦.

చ॥ నలినసుఖముల్సమిత్పటహనాదముగాఁగ నదింద్రచాపమ ।
త్యలఘుశరాసనంబుగ సమంచిత చంచలబల్గుణంబుగా ।
బలువిడి జారు ధారలొగి బాణకదంబము గా వియోగిహృ ।
జ్జలజములం గలంచెను బ్రచండ ఘనాఘన జాలమయ్యెడన్ ॥ ౫౧.

ఉ॥ క్రొత్తగ మోసులెత్తుచును గోమలమైన తృణాళి నీలర ।
త్నోత్తమకందళ ప్రభలనొప్పఁగ మెండగు నింద్రగోపముల్ ।
హత్తిన కెంపులట్లు ధరనందము లో మణిభూషలుంచు మేల్ ।
చిత్తరివోలెఁ గ్రాలె పృథివీస్థలి మానవనేత్ర పర్వమై ॥ ౫౨.

ఉ॥ ఇంపొడఁగూర్చుచుంబలుకునిచ్చలునిచ్చలునుత్సుకంబుతోఁ ।
కెంపుగశోభిలంబురులువిప్పగవిచ్చుచుసంభ్రమంబుచేఁ ।
గంపిలుకౌఁగిలింతలునుగాటపుఁజుంబనలీలలొప్పనా ।
ట్యంప్రవిలాసముల్ సెఱపెనయ్యెడఁగేకులమూఁకలుమ్మడిన్ ॥ ౫౩.

ఉ॥ చెంగటనున్నభూజములఁజేద్పడఁగూల్చుచునిర్మలత్వమే ।
భంగినిగాననీకజడభావముతోలఘువృత్తిదుష్టలౌ ।
సంగనలట్లువిభ్రమములారనదీనివహంబులేగెబల్ ।
భంగములొందినైల్యమునభాసిలుసాగరసంగవాంఛలన్ ॥ ౫౪.

చ॥ హరిణకిశోరకక్షుతులనగ్రవిహీనములైమనోజ్ఞతా ।
భరితములైనవాంకురవిభాసములైతృణజాలముల్లలిం ।
పెరిగినకాననంబులునవీనకిసాలయభూషితంబులౌ ।
తరునికురుంబకంబులనితాంతమెసంగెవిచిత్రవైఖరిన్ ॥ ౫౫.

చ॥ విలసితచాపలోత్పలనలీనవిలాసములంగనుంగవల్ ।
దొలఁకుచునుండముందువెనుదోఁచకజంకుచుఁగొంకుచున్మృగా ।
వలివనసీమలందిసుమువాటినచోటులనల్లిబిల్లిగన్ ।
మెలఁగఁగసాఁగెఁజూపరకునెమ్మియునుత్సుకముల్లసిల్లఁగన్ ॥ ౫౬.

చ॥ ఘనమగునంధకారమొగిఁగార్కొనికన్నులఁగప్పరాత్రులన్ ।
ఘనచయగర్జనంబులకుఁగంపిలిసాధ్వసమొందకన్ దళు ।
క్కనిమెఱుపప్పుడప్పుడెనయంగనువెల్గుఘటింపసేగిరి ।
చ్చుచుపసురాగలైనయభిసారికలస్థునిటాలియొద్దకున్ ॥ ౫౭.

చ॥ పెలుకురఁజేయుపెన్నలివుపిండులుమెండుగరాల్చుమబ్బులన్ ।
మిలమిలఁగన్నుమూఁతలిడుమించులచేజళుకొందియప్డుచెం ।
తలగలసాపశాఖులగునాథులసెజ్జలనత్తమిల్లికాఁ ।
గిలులనువీడకుండఁదమకించిరమించిరిసారెఁగోపనల్ ॥ ౫౮.

చ॥ కలువలవంటికన్నులనుగ్రన్ననఁగాఱెడినీటిబిందువుల్ ।
గొలుకులదారివాఱెలచిగుళ్లపయింబడిపాఱుచుండఁగా ।
జెలువురుదూరమేగగృహసీమలనున్నమెఱుంగుఁబోఁడ్లసా ।
మ్ములుఁజవుసోగులున్వలపుఁబూఁతలుదాల్పరువోనిరాశలన్ ॥ ౫౯.

ఉ॥ తెల్లనికీటముల్రజనుతీరునఁగ్రేవఁదృణాళినిండఁగా ।
నల్లనిఁజల్వలట్టులనయంబునువక్రగతింజెలంగుచున్ ।
జల్లననుల్లముల్గలఁచుసందడిఁగప్పలమ్రోలఁదోఁచుచున్ ।

బల్లపుటోలముల్గడచి పాఱెను సారెకు వారిపూరముల్ ॥ ౬౦

చ॥ సరవిని రేకులూడ్చి జలజాతములుం డఁగ వానిపైఁ దమిన్ ।
దొరఁగి విసంగ నింపయిన తోరపు ఝుంకృతినిస్వనంబులన్ ।
బరిగొని మూఢతన్ సమదబంభరజాలము జుట్టుపల్లుపిం ।
డొరపుగ నాడ బర్హములనుత్పలజాలములంచు వ్రాలెడిన్ ॥ ౬౧

చ॥ అటవిగజంబులొక్కటమదాలసలీలల మాటిమాటికు ।
త్కటముగ వారివాహముల గర్జనలట్టుల ఘీంకరించుచున్ ।
గటములనున్న భృంగములు కైరవమాలికలట్లు గ్రాలఁగా ।
జోటజోటజాలు సామములను సొంపుగఁ ద్రిమ్మరసాగ నెల్లెడన్ ॥ ౬౨

చ॥ సితకుముదంబులట్లడరు జీవనదంబులఁ గ్రోలు నెత్తముల్ ।
సతతము నెల్ల చోటులను జాల్కొను ప్రస్రవణాంబుపూరముల్ ।
స్తుతగతిలాస్యలీలలను సొంపులు నింపెడు నీలకంఠముల్ ।
వితతముగాఁ జెలంగు పృథివీధరముల్గడుఁ జూడనొప్పెడున్ ॥ ౬౩

చ॥ కడుకొని ప్రాచినేచిబలు కాముకపాళికి నింపు నింపునా ।
కడుముల వేఁగులన్ వలపు గ్రమ్మెడి గేదఁగి చెట్లమద్దులన్ ।
విడువక తోఁచు వాసనలు వెగ్గలపుం జడితోఁ బెనంగఁ గాఁ ।
గడఁకను వీఁచు పయ్యెదలు కైవశమెవ్వనిఁ జేయకుండునే ॥ ౬౪

చ॥ విరిసి పిఱుందులానఁగను బెంపుగ గ్రమ్ము శిరోజపాళితోఁ ।
బరిమళమంజులప్రసవభాసురమాళితటాలితోడ బల్ ।
సరులనుమించు గుత్తమగు చన్నులతోడ నుమద్యవాసనా ।
కరముఖపఙ్క్తి తోరతులఁ గాముకకోటిని దన్పి రంగనల్ ॥ ౬౫

చ॥ పొలుపగు నింద్రచాపముల భూషలు గాఁ గొని గ్రొమ్మెఱుంగులున్ ।
జలములనిండఁ బూని కడుజానగుచుండు పయోదమాలికల్ ।
లలిమణిమేఖలాదికకలాపములందివధూకదంబమున్ ।
హాళహాళి చేఁ బ్రవాసులమనోంబుజముల్ వ్రదళించెన త్తఱిన్ ॥ ౬౬

చ॥ అకుటిలవాసనావిలసనాతిశయంబులఁ బొల్చు కేతకీ ।
వకుళకదంబమాలికలు వన్నెలు మీఱెడి కొప్పులందుఁ బా ।
యక చెవులందునర్జునసుమావళి మక్కువఁ దాల్చి ప్రౌఢనా ।
యికలపుడింపుఁ గూర్చిరి రహిన్ నిజనాయకకల్పకంబులై ॥ ౬౭

వ॥ పరువపుఁ బూవుదావులను ఘానిలు పెన్నెరులొజమేచకా ।
గురుమిళితంపు గందముల గోములమించెడి యంగవల్లులున్ ।

గరగరిమీఱమబ్బులుమఁగామునిమాపులఁజిత్రమేమొహో ।
యిరిజతనంబుమైఁబడకటిండ్లనుజేరనవోఘలొక్కటకా ॥ ౧౮

చ॥ పతులవియోగమోరువకపాంథులమానినులిండ్లఁగుండఁద ।
స్మతులహరించునట్లుగనుమంజులకైరవనీలకాంతిచే ।
వితతముగాఁగవేల్పుదొరవిల్లెనయించిదివిన్ శరంబులు ।
న్నతగతిఁదాల్చిపయ్యెరలనన్నునఁగ్రుమ్మరెమబ్బులొక్కటన్ ॥ ౧౯

చ॥ నవజలధారదోఁగినవనమ్ములుతాపములాఱినలతనిం ।
పవగతమౌవితంబున నయంబుగఁబూచెఁగదంబభూజముల్ ।
దవిలిచరించుగాలిఁబ్రమదంబుననర్తనమాడెఁగొమ్మలున్ ।
నవుదులకెంపుచందమునవ్యసుమంబులఁగ్రాలెఁగేతకుల్ ॥ ౨౦

చ॥ విరిసినక్రొత్తపూవులనుబెంపుగఁగ్రాలెజాముల్లమొగ్గలన్ ।
గెరలుకదంబపుష్పములఁగీల్కొనిమించెడుకర్ణపూరముల్ ।
పరిమళమాలతీవకుళభాసురమాలలుబల్విరంబులున్ ।
బెరయఁగఁజేసెఁజేడెలకుఁజేరిముడిసల్లనిమబ్బులొయ్యనన్ ॥ ౨౧

చ॥ పొలుపుగశ్రోణిబింబములుమాయదుకూలములంధరించిగు ।
బ్బలపయిహారవల్లికలఁబాగుగఁజేరిచి కాఱుమబ్బులం ।
జిలికెడునీటిబిందువులుజిత్తునమైగడుపాటుఁగూర్పఁగా ।
లలితవధూత్సెలంగునవలగ్నములంజెలువొందిరంగనల్ ॥ ౨౨

చ॥ జడిచినుకుల్వడింబడఁగఁజల్లఁదనంబుఁగడించి చాలఁగా ।
నొడికపులాసకంబులనునోలిగఁజూచినపూవుఁదావులన్ ।
గడఁకనుదాల్చిగేసఁగులకమ్మనిపుప్పొడులేచిరేఁచుచున్ ।
బొడవడఁగింపఁబూనెఁగడుఁబ్రోషితభర్తృకలన్ సమీరముల్ ॥ ౨౩

చ॥ పరుసనివెట్టకాఱునకుఁజాదపజాలముదావపావకో ।
త్కరముహరింపఁదాపమునఁగ్రాఁగికరంబుఁగృశించువింధ్యమున్ ।
బరిగొనివానమబ్బుజలధారముచేఁబొరినాశ్రయించియా ।
దరగతిఁబాధ్యమిచ్చియుపతాపమడంచిముదంబుగూరిచెన్ ॥ ౨౪

చ॥ అనుపమసద్గుణంబులకునాలయమైరమణీమనోజ్ఞమై ।
వనతరువల్లికానికరబాంధవమై యవికారమైనయా ।
వనధరవేళఁబ్రాణులకుఁబ్రాణపదంబయిసర్వలోకమున్ ।
మనుచుమనోరథంబులసమానముగాఫలియింపఁజేయుచున్ ॥ ౨౫

❋ శరదృతువర్ణనము. ❋

చ॥ అతులితకాశధౌతపటయై వికచాంబుజరమ్యవక్త్రయై ।
వితతమరాళజాలరవవిశ్రుతనూపురనాదయై సమా ।
నతపరిపక్వశాలిచయనవ్యమనోహరగాత్రయష్టియై ।
క్షితినిశరత్తు చొప్పడియెఁ జేడియచందము సందడిల్లఁగన్ ॥ ౨౬.

చ॥ విరిసినరెల్లుచేఁ బుడమి వెల్లనిచేతులతేనిచేతరేల్ ।
చెఱువులు నేర్పునంచగుమిచేఁ గుముదంబులచే సరస్సులున్ ।
బరువగుపూవుగుత్తులను వ్రాలినయంటులచే వనంబులున్ ।
బారిఁదగె మాలతీలతలపొందులచేఁ దెలిపువ్వుఁదోఁటలున్ ॥ ౨౭.

ఉ॥ మొల్లపుమీలపిండులుసముల్లసదశ్మసుమేఖలాళిగా ।
సల్లనచారుదీఱుకలహంసలమూఁకలు హారపాళిగాఁ।
బెల్లుగనిండుబల్లులినవీథులుశ్రోణిచయంబుగా నదుల్ ।
మెల్లఁగనేగసాగె మురిమించెడువత్తుఁ బిత్తరుల్బలెన్ ॥ ౨౮.

చ॥ దరరజతాబ్జకోశరుచితారొక్కను తెల్లనిచాయమించి శం ।
బరరహితంబులై విరళభావముఁ గైకొని నూర్లు వేలునై ।
యరయఁగ నాచుగాలిన సియామెడుమబ్బులమిన్ను వాల్చె సీ ।
విరులు సెలంగ నేగు పృథివీపతికైవడి మోదకారియై ॥ ౨౯.

ఉ॥ కాటుకకప్పుచొప్పలను గారొక్కనియొప్పెనభంబు సొంపుగన్ ।
మేటిజపాసుమావళులమించెను ధారుణిశోణకాంతులన్ ।
నేటుగఁదామరల్బెరసినెక్కొనెనెంతయువప్రభూములన్ ।
మీఱెమరుండు నారియువమేచకకుంతలలల్కనెందఁగన్ ॥ ౩౦

చ॥ సరసపుఁబల్లవాగ్రములఁజాలఁగమించెను బుష్పమంజరుల్ ।
గరువలిగండుమీఱికడఁకన్ గదలించెను చెట్లకొమ్మలన్ ।
గెరలిమరందమద్యములఁ గేరెను పెగ్గలమైనఁదుమ్మెదల్ ।
వరయువకోటిడెందములవ్రయ్యలు నేసెను గోవిదారముల్ ॥ ౩౧.

చ॥ పొలుపుఁగ ఝారకాగణవిభూషణముల్ధరియించి నెమ్మితో ।
జలదమహావరోధములసందులఁజందురు మోముఁజూపుచున్ ।
వలిపెపుఁదేటవెన్నెలలవల్వధరించినిశావధూటి పెం
పులఁదులకించుబాలికను బోలెను మాటికినింపుఁగూర్చెడున్ । ౩౨.

చ॥ రహిఁగారండవచంచుఘట్టనములన్ రంపిల్లుబల్వీచులన్ ।
బహుహంసాదికపక్షిసంఘములవేర్పాటొందుతీరావనిన్ ।
ముహురాకర్ణితమానసాకవిరుతామోదధ్వనిన్ సమ్మదా ।

వహనంబై యెఱదమ్మిపుప్పొడులతోఁ బాఱెన్నదీసంఘముల్ ॥ ౭౩.

చ॥ కనుఁగవకింపుగా మదికిఁ గాదిలిగాఁ జెలువారువెన్నెలల్ ।
మునుకొని సీతువుం గొలిపి మున్మరమైతగు మంచువానలున్ ।
దనరు వియోగవేదనలఁ జారిన నారులమేనులందు జి
చ్చెనయఁగఁ జెట్టినట్టుగ ననంతయు వేఁడిమిఁ గూర్చె నయ్యెడన్ ॥ ౭౪.

ఉ॥ పంటను బర్వు చేనుఱఁగ వ్రాలిన పైరులు గంపమొందనా ।
క్రొంటను బుప్పభారమునఁ గ్రన్నన వంగిన చెట్టులాఁగ బల్ ।
దంటతనమ్మునన్నెఱయు తామరలాఁకుల మందయావనుల్ ।
వెంటనె కుందమిక్కిలిగ వీవఁగఁ జొచ్చెను జల్లగాడుపుల్ ॥ ౭౫.

చ॥ తఱుచగు మత్తహత్తుకముదంబున నంతట హంసదంపతుల్ ।
గొఱలఁగ నచ్చుగన్విరిసి కోకనదమ్ములఁ దమ్ములొప్పఁగా ।
నఱిమఱి వేఁగుఁ బోకఁ బవనాహతమై తరగల్చలింపఁగా ।
మఱులొడగూరి చెన్సరసిమండలి లోకమనోభిరామమై ॥ ౭౬.

చ॥ కనఁబడదయ్యె నింగిఁ దెఱగంటివజీరునివిల్లు మబ్బులన్ ।
మినమిన మించదయ్యెఁ గుఱుమించును నంచలగుంపు లాకసం ।
బున నిజపక్షవాతములఁ బోవఁగ నింతయుఁ బూనవయ్యెనో ।
పినగతిజుట్టుపుల్గులు దివిన్ గనగుత్తుకలెత్తవేమియున్ ॥ ౭౭.

చ॥ మదమున నాడు కేకులసమంచితలాస్యము నిల్పఁ బంచియ ।
య్యదనమరుండు హంసనిచయంబుల గానము మెచ్చె నెంతయున్ ।
బొదలు కదంబనీపముఖభూరుహజాతము వీడి పుష్పసం ।
పదకయి సేసె నవ్విషమపర్ణతరువ్రజముం జెడంగుగన్ ॥ ౭౮.

ఉ॥ ఎల్లెడ నల్లవావిలులహీనసుగంధము లీనుచుండఁగాఁ ।
జెల్లనఁ గొమ్మలన్నిలచి పిట్టలు నెట్టనఁ గూయుచుండఁగా ।
మొల్లపులేళ్ళకన్నులొగి ముద్దుగఁ గల్వలసొంపు నింపఁగాఁ ।
బల్లవకోటి డెందములఁ బాయక మోదము నించెడిన్వహుల్ ॥ ౭౯.

ఉ॥ చెందొవలన్సరోజములఁ జెందుచు సారెకు వానితావులం ।
బొందితనీయశైత్యమును బొంపిరివోవక తాల్చి తచ్ఛదా ।
స్పందహిమాంబుబిందువుల సారెఁగఁ దల్చుచు వేఁగుఁ బోకలన్ ।
మందమరుత్కదంబములు మానవకోటులకింపుగూర్చెడున్ ॥ ౮౦.

చ॥ పరిణతశాలిపాళికలభాసిలె నెల్లెడ భూమిభాగముల్ ।
గరముఁ బశుప్రకాండములఁ గ్రాలెను బల్లెలగోష్ఠపాళికె ।

గ్గురులునునంచలుంబలుకుగోటులమించెసరోవరంబులున్ ।
గురుకొనుపచ్చిపచ్చికలగోమునమించెనుమెట్టనేలలున్ ॥ ౯౧.
చ॥ లలనలమెల్లనైననడలన్మెచవెంగలహంసలున్మడిన్ ।
చెలువలమోముచందురులచెన్నుగడించెనుదెల్లదామరల్ ।
నెలఁతలచూపునిగ్గులనునిచ్చలెసంగెనునల్లగల్వల ।
ప్పొలతుకకన్నుబొమ్మలనుబోలెనునన్నవలౌతరంగముల్ ॥ ౯౨.
చ॥ అతివలమేలిసొమ్ములనయమ్ముగఁజూపడుబాహువల్లుల ।
ల్లలితమైనపచ్చచిగురాకులమొగ్గలతీవెలొప్పెడిన్ ।
జతురతనవ్వుచోరదనసౌష్ఠవముంబలెనొప్పమీతెమా ।
లతులునశోకముల్పటువిలాసముఁజూపెడుమొగ్గనిగ్గులన్ ॥ ౯౩.
చ॥ రమణులుదాల్తురోజరుచిరంబులువక్రములౌశిరోరుహా ।
గ్రములనుగీలుగంటులనుగమ్మనితావులజాజిదండలన్ ।
కొమరగుకాంతిఁగుల్కుఘనకుండలమండితమైనకర్ణదే ।
శములనుసామువిచ్చిపెలుచన్వలపుల్లులకించుకల్వలన్ ॥ ౯౪.
చ॥ మలయజపంకసమ్మిళితమంజులహారములంగుచాగ్రముల్ ।
జలురతనాలచేనలరుబంగరుకాంచికలన్నితంబముల్ ।
గలరవముల్సెలంగుచుగ్రాలెడునందెలఁబాదపద్మముల్ ।
గలిగిముదంబుఁగూర్తురొగిఁగామినులత్తఱిఁగాముకాళికిన్ ॥ ౯౫.
చ॥ మొగులెటఁదోఁపమింబసలఁబొల్చుచునిర్మలనీరకాంతులన్ ।
గగనముఋతుచంద్రములుగ్రాలఁగనెంతయుఁజూడనొప్పెబల్ ।
తొగలిరులంజలింపకయతోఁచెడుహంసనుగూడిపచ్చఱా ।
సొగసులనేలునీళులనుశోభిలునట్టికొలంకుకైవడిన్ ॥ ౯౬.
చ॥ శరదృతువొప్పెఁగైరవవిసారవినిర్మలవారి సీతమా ।
తరివిగతాంబుదోత్కరపిధానదిశావలిపక్వశాలివి ।
స్ఫురితధరాగ్రభాగమునుసుందరకోకనదాప్తకాంతిభా ।
స్వరతమితారకానికరబంధురచిత్రనభోంతరంబునై ॥ ౯౭.
చ॥ కెరలియహర్మ్యఖంబులమొగిందిననాధకరప్రభిన్నమై ।
గరితలనిగ్గుమోములతెగంబలెవిచ్చెనుదమ్మిలోలినం
బురుహవిరోధిలీనమయిపోవఁగఁబ్రోషితభర్తృకాంగనా ।
వరహాసనంబుభంగిఁగలువల్మొగిడెన్వెసతోఁదమంతటన్ ॥ ౯౮.
చ॥ కలువలమోగ్రిలఁజూచితమకాంతలకన్నులటంచురాజహం ।

సలరొదలాలకించితమచానలయందెలచప్పుడించుఁజె ।
న్నలరెడిదాసనంబునునిజాంగనవాతెఱయంచునెంతుర ।
న్నెలఁతలఁజాసిదూరధరణీబథికుల్వెసభ్రాంతచిత్తులై ॥ ౯౯.
చ॥ చలువలతేనిసంపదనుజక్కనిమోమునఁజూనిమేటియం ।
చలగొనశైనపల్కులవెసన్గట్టకంబులఁజూనిసజ్జహా ।
లలితవిలాసమింపుగఁజెలంగెడిమోవినిజూనియేగఁదా ।
య్యలితలమిన్నయోర్తుశరదాగమవైభవమేర్పరింపుచున్ ॥ ౧౦౦.
చ॥ వికసితనీరజాస్యయనుఁస్ఫురితోత్పలభాసుదాసియున్ ।
వికచమనోజ్ఞకాశరుచివిభ్రమితామలచేలయుంబ్రఫు ।
ల్లకుముదకాంతిపుంజసువిలాసయనౌతరుణీవతంసమ ।
ట్లకుటిలలీలనొప్పుశరదాగమమింపెనయింపకుండునే ॥ ౧౦౧.

హేమంతర్తువర్ణనము.

చ॥ కొమరగులేఁజిగుళ్ళగమిగోమగఁగ్రొవ్విరులుల్లసిల్లఁజెం ।
పమరఁగలొద్దుగల్విరిసెనంతటఁబక్వములయ్యెశాలులున్ ।
గ్రమతఁదుషారసంహతినిగంజములొప్పెనవీనశోభలన్ ।
హిమసమయాగమంబెసఁగనెవ్వనికింపుఘటింపదిద్ధరన్ ॥ ౧౦౨.
చ॥ కుదురగుగుబ్బచన్నులనుగుంకుమపంకిలచందనంబులన్ ।
బొదలనలందిప్రోడలగుముద్దులగుమ్మలుమంచుమించులన్ ।
గమరుచుఁగుందబృందములక్రచ్చులమించెడుహారవల్లికల్ ।
పదిలముగాఁగఁదాల్చిరెదలన్ గొనబుల్వెదచల్లుచుండఁగన్ ॥ ౧౦౩.
చ॥ పొలుపగుబాహుమూలములఁబూన్పరుసందిటిదండలుబ్బుమైఁ ।
దలరెడుగబ్బిగుబ్బలనుతాల్పరుసన్నపుటొల్లెపయ్యెదల్ ।
బలుపగుశ్రోణిబింబములపైఁదమిఁగట్టరలంతిపుట్టముల్ ।
వలిబలమేమిచెప్పనగువారిజలోచనలొయ్యనయ్యెడన్ ॥ ౧౦౪.
ఉ॥ దంబినమానికంబులనుబంగరులంగనుసొంపుగూర్చుచున్ ।
డంబగుమేఖలల్కటితటంబులఁగ్రాలవుశోణనీరజా ।
డంబరలీలలన్ జివురుడాలులనేలుపదంబులందుఠా ।
వంబులనొప్పునందియలుపాటిగఁజెందవుబాలికాలికిన్ ॥ ౧౦౫.
చ॥ సురతమహోత్సవంబులనుసుందరులొయ్యననాయకాలికిన్ ।
మురిపముఁజెంపఁదావులనుమోదమునించెడుపూఁతమేనులన్ ।
గరగరనైనచెక్కులనుగాటపుఁబత్రవిలేఖనమ్ములున్ ।

గురులనుమేలిభూషములుగూరుతురయ్యదనంబొసంగఁగన్ ॥ ౧౦౬
చ॥ మసకపుఁగంతురంతులక్రమంబునఁబాండిమఁజెందుమోములన్ ।
బొసఁగెడుసంతసంబువెలివుచ్చెడుచూపులుమందమందమౌ ।
హాసనరుచుల్సెలంగుచుననన్నవపల్లవకాంతతోడి కెం ।
పెసఁగెడివాతెఱల్గలిగియిందునిభాస్యలువొల్చిరత్తఱిన్ ॥ ౧౦౭
చ॥ గురుతరమైనగబ్బిచనుగుబ్బలమాటికినొత్తనోర్వమిన్ ।
బరువవుశీతకాలమునుభామినియామినియేగవేకువన్ ।
బొరిఁదొరఁగించునశ్రులనఁబొల్పుగధారుణిచూడనొప్పెన ।
గ్గరుకులయంకురంబులనుగ్రన్ననఁజిందుహిమాంబుబిందువుల్ ॥ ౧౦౮
చ॥ పొదలఁగఁబూఁచికన్నులకుమోదమునించెడుశాలిమంజరుల్ ।
పదుపులుగూడియెల్లెడలబల్విడిగ్రుమ్మరులేళ్లబారులన్ ।
మదమునసారెసారెకునినాదమొనర్చెడుకొంచకూటువుల్ ।
మదులకునింపుబెంపఁగసమంచితలీలలసీమలొప్పెడిన్ ॥ ౧౦౯
చ॥ విరిసినకల్వక్రొవ్విరులువింతలుదొంతరిలంగఁజేయఁగా ।
గరువపుటంచపిండుతెసకంబునఁజుట్టువలంకరింపఁగా ।
గరముననంటమైగరువుగ్రమ్మెడిబత్తెలిసీరెసంగఁగా ।
సరసులుచెన్నుమీఱెజనజాతముచిత్తముఁజూఱగొంచొగిన్ ॥ ౧౧౦
చ॥ గరితరోమంచుపెంజలినిగచ్చెడలంబరిపాకమొందియున్ ।
గరువులుగూర్చుచల్లనగుగాడ్పులఁగంపమునొందియీయెడన్ ।
బరువడిమైఁబ్రియంగులతపాండుతఁగాంచెవియోగవేదనా ।
విరసమునన్లతాంగికడువెల్లదనంబుననొప్పుకైవడిన్ ॥ ౧౧౧
చ। సరససుమాసవావళిజసౌరభముల్జనియించుమోములన్ ।
బరువడిఁబుచ్చునూర్పులసువాసనలంగములందుఁబర్వనొం ।
డొరువులమేనులొక్కటిగనొప్పఁగదంపతులొయ్యనిద్రలన్ ।
బరగిరిగాముకేళులనుబల్విడిఁజొక్కివిచేష్టితాంగులై ॥ ౧౧౨
చ॥ అలఘురతోపయోగసమయంబుననిర్దయబుద్ధియౌవనుం ।
డలరిసనంగనారుణరదాంశుకమంపునఁబంటికాటులున్ ।
వలుదలువట్రువల్సెబగువన్నెలుదొల్కుకుచాంచలంబులన్ ।
వెలుచనిగోటిపోటులనుబెల్లుగఁదోచెనుగెంపుసొంపులన్ ॥ ౧౧౩
ఉ॥ అండజయానయోర్తుకశయంబుననద్దముఁబూనిమించుతే ।
యొంటఁబ్రభాతవేళమొగమింపుమెయిన్గనుగోవిరాళియై ।

మెండగువేడ్కఁ జెల్వొఁదుతమిన్ జవియానితో నంగఁదోఁచుబల్ ।
పండులకౌటులంగనిత్రపన్ మలఁచెన్ బెదఃక్రియంబునన్ ॥ ౧౧౪.

ఉ॥ జవ్వనియోర్తుగున్కిమరుసామునగోమగుమేనుచొక్కఁగా ।
మవ్వములూరజాగరసమంచితపాటలనేత్రపద్మయై ।
పువ్వులదండలుంగురులుపొల్పుగజాతిసదంససీమపై ।
నివ్వటిలంబ్రభాతనలినీప్రియచారుకరప్రతప్తయై ॥ ౧౧౫.

చ॥ ఘనతరనీలరత్నరుచకప్రశిరోరుహపాళిచిక్కులన్ ।
బెనఁగొనవాడుపూసరులువెగ్గలపుస్వలపుల్లడింపఁగాఁ ।
బనుపడగబ్బిగుబ్బచనుబంతులపేర్చిగునవానతాంగియా ।
వనితకుఁగొప్పదిద్దెశోకపాటలగంధిబెడంగుమీఱఁగన్ ॥ ౧౧౬.

చ॥ తనుపెనయంబ్రియుండువిడఁదన్వియొకర్తునిజాంగవల్లికన్ ।
గనుఁగొనిసంతసంబునమకమ్మనిమోవిపిడెంపురంగుచే ।
జనుఁగవరైకచేసరభసంబునఁగప్పితుతత్రణంబులన్ ।
గనఁబడకుండఁజేసెనలకల్డిగఁజాఱఁగఁగుంచితాతీస్థయై ॥ ౧౧౭.

ఉ॥ అంగనయోర్తునవ్యసురతాంతమునన్ శ్రమవారిగాత్రపున్ ।
రంగఱఁజేయుసోఁబమఁద్వరన్ దనువల్లియఁజన్నులుంగను ।
ర్పంగడుఁగౌతుకంబుననభంగురమైనయొయారమొప్పన ।
భ్యంగనమాచరించెసుపనూప్తికినైబలుశీటసీథుఁన్ ॥ ౧౧౮.

ఉ॥ పెక్కుగొనంబులన్మదముపెంచుచుఁజిత్రముగాఁగఁదన్వులన్ ।
జొక్కఁగఁజేయుశాలితతిసాంపుగమల్లెనెలంగుచుండఁగా ।
జక్కనిచక్రవాకములసంతతులెల్లెడబాలుదీఱఁగా ।
నొక్కటమోదకారియగుయొప్పెహిమానిదినంబులీగతిన్ ॥ ౧౧౯.

శిశిరర్తువర్ణనము.

చ॥ పెరిగినశాలియంజెఱకుఁబెల్లుగనిండిధరిత్రియొప్పఁగన్ ।
శెరయుచునొండుసొండుఁగడువేడుకఁబల్కుచుఁగోకదంపతుల్ ।
పరిగొనిగండుమీఱఁగనుబాటులగంధులకుంబ్రియంబుగన్ ।
బొరిశిశిరాగమంబుదగెఁబొంపిరివోవనియింపుఁగూర్చుచున్ ॥ ౧౨౦.

ఉ॥ పాయకయొప్పెనత్తతనిభానురుచిప్రచురాగ్నిబద్ధవా ।
తాయనమందిరోదరమునంచితగౌరవఘారనవ్యచే ।
లాయతకామినీకటియునంగభవప్రధనైకకేళిసం ।
స్థాయముసేవ్యమైతనరునాయెడసర్వజనాభిరామమై ॥ ౧౨౧.

ఉ॥ వెన్నెలపిండిచల్వలను వేడుకఁ గూర్పు చందనాదుల ।
భ్యున్నతసౌధదేశతతులుబ్బాడగూర్పుచంద్రశీతలా ।
సన్నతగాడుపుందెరలసైపఁగనీవుహిమప్రసారముల్ ।
సన్నుతమైనయత్తఱిన్నృసంతతికిన్రజనీపరంపరన్ ॥ ౧౨౨

చ॥ అలరెడుమంచుపెంజడులనబ్బురపుంజలిముచ్చముంపవె ।
న్నెలబలునిగ్గులన్వడకుపెక్కొనఁజేయఁగవెల్లరెక్కపెన్ ।
బలఁగమువక్రలీలలనువారకసౌమ్ములసొంపునింపరా ।
త్రులుప్రజకింతయున్మదముఁదోఁపఁగనీవుధరిత్రినెల్లెడన్ ॥ ౧౨౩

చ॥ మృగమదవాసనల్వలపులీనెడిపువ్వులు తమ్ములంబులున్ ।
దగఁగొనియాసవావళులతావులనాస్యముచెన్నుమీఱఁబొం ।
దుగనసితాగురుప్రముఖధూపములంబయలందుచున్నక్రొం ।
బొగలుఅళించుసెజ్జయిలుపోఁడిమిజొచ్చెనాకర్తునాథుతోన్ ॥ ౧౨౪

చ॥ సురతసుఖంబులిచ్చగొనిసుందరులొయ్యనసాపబాధులై
చెరుకునుసంశయంబుగొనిపెల్లుగఁగంపిలుచున్నకాంతులన్ ।
సరసతఁజూచికర్జముపెసన్దలపోసితదీయమంతువుల్ ।
స్మరణమొనర్పకత్తఱినిమన్మథలీలలఁదేల్తురెంతయున్ ॥ ౧౨౫

చ॥ అతితరకామసంభ్రమమునందుచునిర్దయగాఢసంగమో ।
ద్ధతియువనాయకాళిప్రమదంబునఁగూడఁగదీర్ఘయామినుల్ ।
సతతసుఖప్రదంబులనిచానలుమేనులుచెమ్మగిల్లఁగా ।
గతులనుమందతల్చిరయఁగాఁజరియింతురువేఁగుఁబోకలన్ ॥ ౧౨౬

చ॥ చెలువగురైకపట్టునకుఁజిక్కనచక్కనిచన్నులొప్పఁగా ।
నలరెడుకుంకుమాంకితములైబలుపయ్యెదలక్కలానఁగా ।
నలువుగమించుపెన్దుఱుమునన్విరిసోగులుచెన్నుమీఱఁగా ।
చెలులుహిమాగమంబొనరఁజేర్చినసొమ్ములెయైరుదారతన్ ॥ ౧౨౭

ఉ॥ కేసరరాగపింజరవికీర్ణములౌనులివెచ్చచన్నులన్ ।
భాసురసౌఖ్యసంపదలఁబాల్పడఁజేయుచుబాళిగూర్పఁగా ।
వీసరవోకయౌవతలవీడనికౌఁగిలులందుశీతముం ।
బాసిసుషుప్తిఁజెందుదురుపాయఁపుఁజక్కనినాయకావళుల్ ॥ ౧౨౮

చ॥ తొలఁకెడువేడ్కలారయువతుల్రతివేళలఁతావియార్పుగా ।
డ్పులఁబులకింపఁజేయుచునుబూవిలుకానిపురంపుటామికల్ ।
గొలుపుచుఁగాముకావళినిగూడినవోహరలీలరేలమ ।

త్తులనిడుమద్యపానములఁ దుష్టిఁ జెలంగిరి రిత్తప్రేలుచున్ ॥ ౧౨౯.

చ॥ మదము చెలంగ మున్విడి విమానిని యోర్తు ప్రభాతవేళ స
మ్మదమున భర్తకాఁగిఁటను మచ్చికఁ గన్న కుచాగ్రభాగముల్ ।
వెదలగఁ జొక్కియున్న మెయిపోఁడిమి తోఁ బడకిల్లు వెల్వడన్ ।
మదవతి యోర్తు దాని చెలిమం గని పక్కున నవ్వె నవ్వడిన్ ॥ ౧౩౦.

చ॥ అగురుల ధూపముల్వలపు నార్పఁగ నొప్పెడు కుంతలాగ్రముల్ ।
విగళిత పుష్పదామముల వ్రేలుచు శ్రోణితలంబునం బడన్ ।
గగనము నీఁక మధ్యమొగిఁ గ్రాలఁగఁ దూరుపు తెల్లవారినన్ ।
మగువ యొకర్తు దా శయనమందిరమున్విడ నాడె దిగ్గునన్ ॥ ౧౩౧.

చ॥ పులుదుము వంగ మించు బలుపొన్నలెయున్న మెఱుంగు మేనులన్ ।
గోలుకుల క్రేవఁ గెంపు చవి గుబ్బుచు వీనుల నాను కన్నులన్ ।
గలిగి నిశావసానములఁ గాంతలు గేహములందుఁ గ్రాలిర ।
జ్జలజనివాసినీ క్రమతఁ జారువిలాసము లేర్పరించుచున్ ॥ ౧౩౨.

చ॥ పిఱుదులు గబ్బిగుబ్బలును బెంపును జెందికరంబు వ్రేఁకలన్ ।
బురికొలుపంగ సన్నఁబవనముంగ నికౌనులు దైన్యమొందఁగా ।
గరితలు మెల్ల మెల్లగను గంపిలుచున్ రతిఖిన్న వేషముల్ ।
బొరఁగి దినానుకూలముగఁ దోఁగయి సేసిరి నేర్పులారఁగన్ ॥ ౧౩౩.

చ॥ కులుకుచనుంగవన్ ఖరకోటుల నొక్కులఁ గాంచి వేడ్కఁ జె ।
న్నలరెడు మోవి కెంజిగురులందున పల్నొవ గంట్లు వ్రేళులన్ ।
గలయఁ దెమల్చి వాంఛితసుఖంబుల పొందిక సంతసించుచున్ ।
జెలువలలంకరింపు మరు చెన్నగ మోము లహర్ముఖంబులన్ ॥ ౧౩౪.

చ॥ పొలుపుగఁ బంచదారల చవుల్ బులకించెడు నించు దోఁటలున్ ।
వలపుల వింటివాని గొరవంక రొదల్ పొడమించు చెట్టుముల్ ।
జెలువురఁ బానియున్న యెడఁ జేడెల కుంబరి తాపకారి నై ।
యలవడ వేడ్కఁ గూర్చు శిశిరాగము మెంతయు మేలొసంగదే ॥ ౧౩౫.

❊ వసంతర్తువర్ణనము. ❊

చ॥ వినితెనమావికొవ్విస్వరులు వింగడపుంబలు పాఁడిమల్లు నై ।
వరిసిల తోంతవీధుల రొదల్ నిగుడం జరియించు తేఁటిపిం ।
డొరపగు నారియైన వరతోత్సుకులౌ యువకోటి డెందముల్ ।
పరియలు సేయు నాను నిచెలంగె ధరిత్రిఁ బయోరుహానన ॥ ౧౩౬.

చ॥ ద్రుమములు పూవుగుత్తులను దోయములింపగు నంబుజంబులన్ ।

కోమలురతోత్సుకంబులను గోమలగంధవహాంబుతావులన్ ।
బ్రమదదమాదినోత్కరములు బల్విడి సౌఖ్యములిచ్చు సంధ్యలై ।
క్రమతవసంతమెంతయును గంపువతోడను హాళిఁ గూర్చెడున్ ॥ ౧౩౭.

చ॥ నూతులలోని నీరములు నూత్నహిమాంబుమిళత్పటీరమున్ ।
శీతమయూఖకాంతులుఁ గుశేశయపాణికదంబకంబులున్ ।
జాతమహీజసంతతులు సొంపుగఁ బూఁచిన పూవుఁదోఁటలున్ ।
ఖ్యాతవసంతవేళను సుఖావహసంపదఁ జెన్ను మీరెడున్ ॥ ౧౩౮.

చ॥ కుసుమమునద్దినట్టి బలుగోటగు నెఱ్ఱని డాల్దుకూలముల్ ।
మసకము లౌ పిఱుందులను మంజులలీలధరించి కెంపురం ।
గెసఁగెడి వల్పపయ్యెదలు హేలగఁ జన్నులఁ గప్పియయ్యెడన్ ।
బిసరుహగంధులామున ననుపీడరు చెల్వవరయ్యండదండలున్ ॥ ౧౩౯.

చ॥ కొమరగు కర్ణదేశములఁ గోమనమించెడు కొండగోఁగులున్ ।
విమలవినీలకాంతిఁ దగు వేనలులందునశోకసూనముల్ ।
క్రమతవికాసమున్ గనికరంబలరారెడి కుందపుష్పముల్ ।
ప్రమదలు దాల్చి కాంతులను భాసురలై చెలువొందిరయ్యెడన్ ॥ ౧౪౦.

చ॥ మలయజసారచర్చలసమంచితమౌచను దోయిహారముల్ ।
చెలువగు బాహువల్లికలఁ జేర్చిన సద్వలయాంగదంబులన్ ।
బలుపుగ డించిమిఁ చుకటిభాగములన్మణిమేఖలావళుల్ ।
వలపుల తేనికోఁకలను వందురు కాంతలు దాల్చిరెంతయున్ ॥ ౧౪౧.

చ॥ రతనములందమున్ తెమలు రంగులెసంగఁగఁ గూర్చినట్టుగా ।
నతులితలీలనాప్పుకనకాంబురుహంబులబోలు మోములన్ ।
వితతముల్ లౌచుఁ జెమ్మటలు వేములువంగఁగ రంగిపాలుయా ।
వతిలకపోలపత్రములు వారని మారుని బోరులన్మోగిన్ ॥ ౧౪౨.

ఉ॥ దర్పమెలర్చు దర్పకుని దారశరంబులనొల్లఁ బోయి పె ।
న్నార్పులఁ దత్తరంబులను నాయ్యననూడిన కంచుకంబులన్ ।
దార్పకమందగామినులు త్రిస్తకళావివశీకృతాంగులై ।
యోర్పులు జాఱ వేగదగులూనుదురొద్దఁ జెలంగు నాథులన్ ॥ ౧౪౩.

చ॥ వలపులఁ జొక్కియున్న తెలివన్నియ మేనులజాడ్యము ల్వెసన్ ।
దొలఁచి పొరింబొరిన్మరుఁడు తోయజబాణకదంబకంబులన్ ।
... తెంగిపెత్తగముఁ గల్గఁగఁ జేసికడానిమించులన్ ।
... చెంతకయ్యెడన్ ॥ ౧౪౪.

చ॥ మదిరలనైరకెంపుచవిమాననికన్నులలౌల్యసంపదల్ ।
పొదలెడిచన్నులంబిగికపోలతలంబులఁబాండిమప్రభల్ ।
కొదువపెడంగుకానులనకుంఠితపీనతబల్పిఱుందులన్ ।
గుదురుకొనెంబాలంతులకుగొబ్బుననామనివేళనబ్రమై॥ ౧౪౫.

చ॥ తనువులునిద్రచొక్కులనుదత్తరమందుచుఁదూలుచుండఁగా ।
ననుపగుపల్కులన్మదమునాటుకనేటుగనింపుఁగూర్పఁగా ।
గొనబగుచూపులంబొమలకుంచితలీలలువక్రతల్దగన్ ।
బరుపడఁజేసెమన్మథుఁడుభామలకయ్యదనంబెడంగుగన్ ॥ ౧౪౬.

ఉ॥ పొంకములైనపొన్బనఁటిపోఁడుములంజెలువారుచన్నులన్ ।
దుంకువమైఁబ్రియంగువునునొప్పగుజాయకకేసరంబులున్ ।
సంకుమదంబునుంగలిపిచందనపంకమలందిరప్పుడే ।
శాంకమనోహరాస్యలురయంబుననాథులఁగూడువేళలన్ ॥ ౧౪౭.

చ॥ మదనమదాతిరేకములమాటికిమానినులొయ్యనయ్యెడన్ ।
ముదుగగుచేలముల్విడిచిమొల్లపుదాసనపూవురంగులన్ ।
గదురునలంతియొల్లియలఁగాయములందొడికేళిపాళినిం ।
పొదలెడిసంబరేణుపొగలుంచిరితావులుగుబ్బతిల్లఁగన్ ॥ ౧౪౮.

చ॥ లలితరసాలబాలకిసలంబులమేసికడిందిమత్తునన్ ।
గొలకొలఁబల్కుచుండుమగకోయిలచుంబనకేళినాఁడుఁగో ।
యిలనలరించెఁబెన్నిదలభృంగమునీరజసన్మరందమున్ ।
దలరనిజప్రియాళికిడితన్పెను వీసరవోనిచెల్మితోన్॥ ౧౪౯.

ఉ॥ కెంజిగురాకుజొంపములఁగ్రిమ్ముగమైపొరివేలిఱెమ్మలన్ ।
రంజిలుమావులుమ్మడిభరంబుగఁబూఁచినకొమ్మకూటువున్ ।
మంజులవాతపోతములుమాటికినూచుచుఁగామినీమనః ।
కంజములుత్సుకంబుగొనఁగానొనరించెఁగరంబుదేఁకువన్ ॥ ౧౫౦.

ఉ॥ ఎల్లెడవిభ్రమచ్ఛవులనీనుచుఁదామ్రరుచింజెలంగుచున్ ।
బల్లవపుష్పగుచ్ఛములభాసురసంపదచేనశోకముల్ ।
జల్లనియుల్లముల్గలఁచిసారెకుశోకముండఁజేసెను ।
త్ఫుల్లసరోజలోచనలఁదూరెఁగుమన్మథసాయకంబులై॥ ౧౫౧.

ఉ॥ పోఁడిమిఁచేఁటిదాఁటులకుఁబొందుగవిందులువెట్టుపూవులన్ ।
గాడుపురేఁచినన్గదలికంబొరినభ్రమమొలొచివల్లులన్ ।
వీడకకాముకావళికివిభ్రమముల్సమకూర్చుచెంతయున్ ।

జూడఁగ సొంపు నింపు నవచూతలతల్ సెలఁగెన్ విచిత్రమై॥ ౧౫౨.

చ॥ సిరిగలకాంత మోముచవి సేవ యొనర్చుచు శోభనవ్యతా।
కురవకపుష్పమంజరులకోమలతన్ దిలకించె నేనియే।
సరునకుఁ దోననుత్సుకము నాఁటును డెందమునందు మారుఁడౌ।
వ్వైరిక అకారతూపు లెదవ్రీలఁగఁ జేయవు కామినీమణీ॥ ౧౫౩.

ఉ॥ మండెడునిప్పవేఁడిమి సమంబయి వీఁచెడు మారుతంబుచే।
నిండఁగఁ బూఁచియేఁపుగను నేలకు వ్రాలిన కింశుకాలిచే।
మెండుగఁ గెంపు రాల్పొదుగ మేలగు నొల్లలియఁ దాల్చు కొమ్మయు।
క్లొండె ధరిత్రియామని మహోన్నతిఁ జెన్నలరారుచుండఁగన్॥ ౧౫౪.

చ॥ చిలుకలముక్కుచాయలను జెల్వగు మోదుకులింత యేనియున్।
గలపవ్వుకొండగోఁగు మదిఁ గందఁగఁ జేయవు గాని కాంతలం।
దెలయాఁగఁ జిత్తవృత్తులను నేఁకటు నిల్పిన దారిడెంబముల్।
కొలకొలఁగూయు కోకిలలకూఁకలు వేగబగిల్చె నొక్కటన్॥ ౧౫౫

చ॥ ఫలరసమానిమత్తిలియ భంగురతన్ గలకూజితంబులన్।
జెలఁగుపికావళిన్ మదము చేరొదఁ జేసెడు షట్పదంబులన్।
గలకలు లేని సిగ్గులను గందువ తావి నయంబుల న్వైసన్।
దొలఁచి నెలంతలాకులముతో నవశాత్మకులైరి నివ్వెఱన్॥ ౧౫౬.

చ॥ సరసముగాఁగఁ బూఁచినరసాలములందున లంతి తెమ్మెరన్।
బరిచలితంబులై నవపల్లవగుచ్ఛములన్వసించియు।
బ్బురమొదవంగఁగో వెలలు పోతరపున్ రొదలాచరింపఁగా।
సురుచిరమౌ వసంతమున సొమ్ముఁగొనెన్ యువకోటి డెందముల్॥ ౧౫౭.

చ॥ సుదతులు నవ్వుసంపదలఁ జూలులు గాఁగొను మల్లెమొగ్గల
య్యదమున వేడ్కతోఁ టలము దావహమై పొడసూపమానిహృ
త్సదనము లైరాగసతతంబులు గాముమరాగయుక్తలై।
పొదలెడి పాయపుంజములబుద్ధులు నిక్కకచొక్కనుండు నే॥ ౧౫౮.

చ॥ కటులను లంబమేఖలలు గబ్బిచనుంగవలం బహారముల్।
పటుతరమన్మథాస్త్రపరిబాధితకోమలగాత్రవల్లులున్।
దటుకునఁ దాల్చియన్మధువు దార్కొనఁగో యిలలట్టు పల్కన।
కుటిలశిరోజలు మృదినిగోల్కొనరొక్కటఁ గాంథచిత్తముల్॥ ౧౫౯.

చ॥ బహువిధమంజులప్రసవబంధురభూషితభూరుహాంతముల్।
కుహుకుహునాదకారిమదకోకిలసంకులసానుభాగముల్।

మహితశిలాకలాపరుచిమానిమైతగుగండశైలముల్ ।
మహీధరముల్పొడగనినమానవకోటికిమోదమిచ్చెడున్ ॥ ౧౬౦.

ఉ॥ పడఁతుకఁబాసిచాలఁగనువందురిమానసమొల్లఁబోవఁగా ।
నడవినిబుష్పమంజరులభ్రమఁగందగుతియ్యమావులన్ ।
బాడఁగనికన్నుఁదోయినఱమోడుచునీరొగినించుబీతునం ।
బిడికిటఁబ్రాణమంచువిలపించునొకండువియోగవేదనన్ ॥ ౧౬౧.

ఉ॥ తతగతిఁబల్కుచుంబరభృతమ్ములుజొమ్మనిమ్రోయుతేఁటుల ।
ద్ధృతముగఁబూఁచుమావులునుబుష్పమనోహరకర్ణికారముల్ ।
రతిపతియేపులన్సాగియురామలమానసవీధులన్మొగిన్ ।
నీతశరజాలమట్లువెతఁజెందఁగఁజేసెనుమాధవంబునన్ ॥ ౧౬౨.

ఉ॥ శరములుమావిక్రొవ్విరులుచాపముకింశుకజాలమోలిబం ।
భరములునారినిర్మలవిపాండురచంద్రుఁడెవెల్లగొల్లి బల్ ।
కరువలియామువేనుఁగుపికంబులువందులుగాఁగలోకజి ।
త్త్వరుమఘుఁగూడిమన్మథుఁడువారకభద్రములిచ్చునెల్లెడన్ ॥ ౧౬౩.

చ॥ చెవులకునింపులౌమధుపశేఖరమంజులగీతికావళుల్ ।
దవిలినయామఁబెంపుననుజొత్తములౌపికపాళికూఁకలున్ ।
బువులనుగ్రాలుమామిడులఁబోఁడిమిద్రిమ్మరుపిన్నతెమ్మెరల్ ।
నెవులొడగూర్చెనయ్యదననీరజనేత్రలమానసంబులన్ ॥ ౧౬౪.

చ॥ పసవపుసంజయొప్పెసఁగెఁబ్రస్ఫుటకౌముదికాభిజాత్యమై ।
పరభృతరావయుక్తమయిభవ్యసుగంధమదానిలంబునై ।
వరమధుపానజృంభదురుబంభరనాదసుగుంభనంబునై ।
సరసగతిన్రతీశ్వరరసాయనమౌచువసంతసంగతిన్ ॥ ౧౬౫.

చ॥ సరగుననుత్సహించ్రుదివసంబులనెట్టనఁజెట్లనీడలన్ ।
గరువపురేలనప్పగిదిఁగాంతయొనర్తురుపండువెన్నెలం ।
జెరిమనుబవ్వడించ్రుతెలిమేడలపైవిరిసెజ్జలందొగిన్ ।
గురుకొనుకొమ్మకౌఁగిలులఁగోరుదురందఱుశీతలేచ్ఛలన్ ॥ ౧౬౬.

చ॥ కళుకుకడానిడాల్దొరఁగికమ్మనితావులపూవుగుత్తులన్ ।
జెలఁగుచుఁబిన్నగాలిభ్రమజెందుచుఁగ్రొన్ననలెత్తుమావులన్ ।
గలయఁగఁజూడఁడోవనరికట్టిమరుండుశరంబులేయఁగా ।
వెలవెలనైప్రవాసిమెయివీసరవోవఁగవ్రాలెధారుణిన్ ॥ ౧౬౭.

చ॥ ఎలమిఁజెలంగుకోయిలలయెల్గులుమేలవుపల్కులైతగన్ ।

ఋతువిలాసము.

సొలపగుకుందకుట్మలరుచుల్ నగుపల్లవులైతొలంకఁగా ।
లలిచివురాకుసొంపులువిలాసపుఁజేతులసన్నగాఁగనే ।
ర్పొలయువసంతుఁడంగనలనూరకనవ్వినయట్లుతోఁచెడిన్ ॥ ౧౧౮

చ॥ కనకపునిగ్గులందెగడుగండతలంబులకాంతిచేతనిం ।
పనుపడంగగంధములహారములందగుగుబ్బపాళిచే ।
ననుపగుమత్తులన్విలసనంబులమించెడుచూపుడాలుచే ।
వనితలుశాంతులైనమునివర్యులకేఁబొడమింత్రుమోహముల్ ॥ ౧౧౯

ఉ॥ లొద్దుగచాయలన్మెఱయులోచనముల్మధువాసనాస్యముల్ ।
గద్దరితావులీన్గురవకంబులఁగ్రాలెడుకేశపాశముల్ ।
పెద్దయువద్దులౌచనులుపీనములైతగుశ్రోణిబింబముల్ ।
దిద్దినయట్లుకాంతలునెలలేమలతోమరుఁడేఁచుఁబాంథులన్ ॥ ౧౨౦

ఉ॥ గందపుఁగొండగాడ్పులనుగైకొనికోయిలగుంపుగూడిని ।
వృందమరందబిందువులయందలికమ్మనితావులూనిపెం ।
పొందమిళిందబృందములనొక్కటనెల్లెడనిండఁజేసితా ।
నెందువసంతుఁడిచ్చుకదయెల్లరకుంబ్రమదంబుసౌఖ్యముల్ ॥ ౧౨౧

క॥ అనియిటులకాళిదాసుం । డనువుగవాక్రుచ్చినట్టియదిరసికులకున్ ।
మనమునకింపుఘటింపఁగఁ । దెనుఁగునఁగావించినాఁడధీరులుగొనుఁడీ ॥ ౧౨౨

క॥ శ్రీమన్నిర్మలకరుణా । స్థేమాయతసత్కటాక్ష శ్రీయుతవక్షా ॥
కోమలయుక్పదనలినా । కామబహుళేప్సజయనిపుణకాయవిలసనా ॥ ౧౨౩

గద్యము॥ ఇది శ్రీహయగ్రీవపదారవిందమకరందపూరిత మనఃపాత్ర యదుశైల మాహాత్మ్యాదికగ్రంథరచనాకౌశలవాగ్విచిత్ర కౌశికసద్గోత్ర శ్రీవీరరాఘవార్యపుత్త్ర సరసకవివర్య శ్రీనివాసార్య ప్రణీతంబైన ఋతువిలాసము సర్వంబునేకాశ్వాసము.

చ॥ అసమహయాననాంఘ్రిజలజాంతరమత్తమిళిందుఁడుకన్ సుధీ । విసరవిధే
యుఁడున్సరసవిస్ఫుటవాగ్మియుఁగౌశికాన్వయా । గ్రసరుఁడు శ్రీనివాసకవిరంగుగ
దీని రచించెనిక్కలిన్ । రసనిధిరత్నవార్ధిసమరంజిలి సత్కవులాదరింపఁగన్ ॥